ఇంకా 8 రోజులు మాత్రమే !

విజయవాడ - శ్రీ సరస్వతీలో

రోజూ 3 ఆటలు మా॥ 9-30.

సా॥ 6-30. రా॥ 9-30 గంటలకు

ఖానేఖుదా

(మిక్కా- యాత్ర - చెక్నిలర్)

1—2—69 నుండి

"డ్రైవర్ మోహన్"

VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702934

సంపుటి 18 సంచిక 289] విజయవాడ 24—1—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.



ఫోన్ నెం. 6322

వియత్నాంయుద్ధం సాగినంతకాలం దారిద్ర్యం నుండి అమెరికా ప్రజల విముక్తి అసాధ్యం

సోవియట్ వ్యోమగాములపై కాల్పులు

మాస్కో, జనవరి 23

సోవియట్ అంతరిక్ష యాత్రికులను, అగ్రనాయకులను విన్న క్రెమ్లిన్‌లోనికి తీసుకెళుతున్న కార్లపై వీధిలో కాల్పులు జరుపబడినట్లు సోవియట్ విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

కాల్పులు జరిపింది "మతిస్థిమితం లేని వ్యక్తి"అసిఆతన్ని అరెస్టుచేయడం జరిగిందని అమంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు. తనపై ఆంతయు మించి పరాయి లేదని ఆయన చెప్పారు.

ఈ కాల్పుల్లో టాక్సీ డ్రైవరు, మోటారు సైకిలుపై వెడుతున్న పోలీసు తీవ్రంగా గాయపడినట్లు అనేక ఆసధికార సోవియట్ వర్గాలు నుండి అందుతున్న వార్తలు తెలుపుతున్నవి.

సోయుజ్ - 4, 5 లలో వ్యోమగాములు వ్లాదిమిర్ షాటలోవ్ ఎవ్గెన్యి ఖ్రునోవ్, బోరిస్ వొలినోవ్, అలెక్సీ ఎల్‌సిసెయేవ్‌లు తమ పన్ని హిత బంధువులతోను, సోవియట్ నాయకులతోను విమానాశ్రయం నుండి వీధుల వెంట దాదాపు మూడు మైళ్ళ పథకాంక్షలవద్ద క్రెమ్లిన్‌కు వెళుతుండగా ఈ కాల్పులు జరిగాయి.

చుట్టుపక్కల నున్నవారు కాల్పులు జరిపిన వ్యక్తిని పట్టుకోవటంలో ట్రాఫిక్ పోలీసులు ఆ వ్యక్తిని పట్టుకోవటంలో ఆతన్ని 4, 5 రౌండ్లు కాల్చారు. ప్రజలు అతన్ని ఎట్టుకొని పోలీసులకు అప్పగించారు.

అంతరిక్ష యాత్రికులు సన్మానం విమిత్తం క్రెమ్లిన్‌కు వెడుతున్నారు.

అంతరిక్ష యాత్రికుల కారుముందుభాగాన వున్న, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, ప్రధాని నికోలాయ్‌పోడ్గార్నీ, తదితర అగ్రనాయకుల ఫొటో చాలా చేసుకవున్నని చెప్పుపున్న ప్రధాని కొసిగిన్ ఈ ఉత్సవానికి హాజరు కాలేదు.

క్రెమ్లిన్ ప్రవేశంచేస్తిదాకాపోట్ స్క్వేర్‌వం వద్దను అంతరిక్ష యాత్రికుల కారు లాగానే కాల్పులు జరిపినవ్యక్తి కారుపైపై నుండి ముందుకువచ్చి కాల్పులు జరిపారని ఎ.ఎఫ్ పి. వార్తాసంస్థ కథనం.

ఉష్ణోగ్రత-25 డిగ్రీలు వున్న ందున కార్లన్నీ అద్దాలతో మూసివేయ బడివున్నవి. సోయుజ్-3 పైలట్ జనరల్ జార్జి బెరిగోవాయ్ కి హాత్రం ఎగిరివచ్చిన గాజు ముక్కలు తగిలాయి.

ఢిల్లీ బహిరంగసభలో కొరెట్టాకింగ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 22

అమెరికా ప్రభుత్వం వియత్నాంలో మారణహోమానికి ఫెడరల్ బడ్జెట్‌లో సగం సిధులు ఖర్చుచేస్తున్నంతకాలం, అమెరికా ప్రజానీకం దారిద్ర్యంనుండి విముక్తి కావటం, శాంతి స్వాతంత్ర్యాలతో జీవించటం అసాధ్యమని శ్రీమతి కొరెట్టా కింగ్ నేడిక్కడ గాంధీ సమాధివద్ద జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

"మా ఫెడరల్ ప్రభుత్వ బడ్జెట్‌లో దాదాపు సగం సిధులు, వియత్నాంలో స్వాతంత్ర్యంకోసం కలలు గంటున్న మా సోదరులను హతమార్చడానికి, ధ్వంసం చేయడానికి, అణచివేయడానికి వినియోగింపబడుతున్నంత వరకూ మేము శాంతి న్యాయాలతో, మనతాలం.

ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడానికి సిధులు అవసరం. మా ప్రజానీకాన్ని దారిద్ర్యం నుండి విముక్తి చేయడానికి, ఇండ్లు లేని వారికి గృహవసతి కల్పించడానికి, విద్యోగులకు ఉపాధి కల్పించడానికి అవసరమైన సిధులు మానవ మారణ హోమానికి ఉపకరించే ఆయుధాల నిర్మాణానికి ఉపయోగింపబడుతున్నాయి. ప్రపంచ పరిస్థితులు పున్న మా సోదరులను దానినుండి చేసే ఎనిలో మేము పాల్గొనతాలం. ఈ ఘోర కృత్యాన్ని కొనసాగిస్తున్నంతవరకూ మేము స్వతంత్రులుగా వుండలేము" అని ఆమె అన్నారు.

కీర్తిశేషులు మార్టిన్ లూథర్ కింగ్ అమెరికాలో ప్రారంభించిన అహింసా ఉద్యమమే వియత్నాం శాంతి సంప్రదింపులకు దోహదం చేసిందని కొరెట్టాకింగ్ అన్నారు.

వియత్నాం సమస్యపై అమెరికా ప్రజల అభిప్రాయాల్లో సమగ్రంగా వచ్చిన పెద్ద మార్పు దృష్ట్యా కొత్తగా ఎన్నికైన ఆధ్యక్షుడు నిక్సన్‌కు శాంతి మిషన్ ప్రాత్యాన్నాయింగా మాట్లాడే సమస్యే లేకుండా పోయిందని ఆమె అన్నారు.

వియత్నాంలో అహింసా ప్రేరణ స్వదేశంలో అహింసను సృష్టిస్తుందని, ఈ సత్యాన్ని కింగ్‌లూధర్ చాలా తొందరగా గ్రహించారని, అందువల్లనే వియత్నాం యుద్ధాన్ని ఖండించారని ఆమె అన్నారు.

ప్రపంచంలో శాంతి సత్వరంగా నెలకొల్పబడాని, అది అమూల్యమైనదని ఆమె చెప్పారు.

ఒంగోలు విద్యార్థుల నిరవధిక నిరశన ప్రారంభం

ఒంగోలు, జనవరి 23

విద్యార్థులకు టిపిక్ గదులు, సైకిల్ షెడ్‌లు, వైటింగ్ గదులు, రీడింగురూమ్‌లు వాయిఖానాలు తదితర వసతులను కలిగించాలని కోరికే నిర్వహణ కమిటీని డిమాండ్ చేస్తూ ఒంగోలులోని ని. ఎస్ ఆర్. శర్మ కళాశాల విద్యార్థులు శ్రీ ది సత్యనారాయణ, యం. వెంకటేశ్వరరావులు నేటి ఉదయం నుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

గుంటూరు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లుస్థానిక విద్యార్థి కృష్ణ నిరాహారదీక్ష లక్ష్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

ఈ ఉద్యమాన్ని దెబ్బతీయడానికి విద్యార్థులలో ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి కళాశాల నిర్వాహకులు, వారి అనుయాయులు ప్రయత్నిస్తున్నారు. (వి. వి.)

మాస్కోలోని ప్రగతి ప్రచురణాలయానికిచెందిన శ్రీమతి స్వెత్లానాకు విశాలాంధ్ర కార్యాలయంలో సన్మానం జరిగిన దృశ్యం : సన్మాన వార్త 6 వ. పేజీలో.

బలిమెల ప్రాజెక్టుకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జనవరి 23

1968-69 కాలంలో బలిమెల ప్రాజెక్టుకు ఆర్థిక సహాయంగా ఆంధ్రప్రదేశ్‌కు రు. 87 లక్షలు, ఒరిస్సా ప్రభుత్వానికి రు. 70 లక్షలను కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది.

ఈ రెండు రుణాలు 15 వార్షిక వాయిదాలలో తిరిగి చెల్లించవలసి వుంది.

దీనితో సహా ఈ ప్రాజెక్టు నిమిత్తం 1967-68 నాటి నుండి ఆంధ్ర ప్రభుత్వానికి మంజూరుచేసింది. 1.90 కోట్లు ఒరిస్సాఎడు త్వానికి మంజూరు చేసింది రు. 4.40కోట్లు అవుతుంది.

ఆఫ్రికాతో భారత వాణిజ్యాభివృద్ధి సత్వరం పూనుకోవాలని శ్రీ దినేష్ సింగ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 23

ఆఫ్రికన్ దేశాలనుండి యూరోపియన్ రాజ్యాలఉపసంహరణ ఫలితంగా ఏర్పడిన రాజకీయ, ఆర్థిక శూన్యతను నింపటానికి, సమయం మించిపోకముందే, భారతదేశం పూనుకుని, ఆఫ్రికన్‌దేశాలతోను, తదితర వర్ధమానదేశాలతోను వాణిజ్యాన్ని పెంపొందించుకోవాలని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడిక్కడ చెప్పారు.

వాణిజ్యబోర్డు మూడవ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దినేష్‌సింగ్ యీ సూచన చేశారు.

ఆఫ్రికన్ దేశాంతో వాణిజ్యాభివృద్ధికి విస్తృతావకాశాలున్నప్పటికీ మనం వాటిని పూర్తిగా వినియోగించుకోలేక పోయామని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

ఏవైనా స్వల్ప అడ్డంకులున్నా వాటిని అధిగమించడం పెద్ద కష్టమైన ఎనేమీ కాదని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు

భీమా పథకంనుండి ఆర్. టి. సి. ఉద్యోగుల మినహాయింపు : హైకోర్టు తాత్కాలిక స్టే

హైదరాబాదు, జనవరి 23 విచారణకు వచ్చింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకంక్రింద ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ వేతనాలనుండి కంట్రిబ్యూషన్లను నిలుపు చేయవలసిందిగాను, ఆర్. టి. సి. ఉద్యోగులపై ఉద్యోగుల ఇన్సూరెన్సు పథకాన్ని రుద్దకుండా మినహాయింపు యివ్వాలని కోరుతూ, ఉద్యోగుల భీమాపథకానికి వ్యతిరేకంగా ఏ. పి. ఎస్. ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది.

1968 డిసెంబరు 31 న పైరిట్ పిటీషన్ దాఖలు చేసుకోబడింది. 1969 జనవరి 22 న యూనియన్ తరపున అడ్వొకేట్ శ్రీ క్రొవ్విడి నరసింహం వాదనను విని ఉద్యోగుల వేతనాలనుండి ఉద్యోగుల భీమాపథకం క్రిందడబ్బు వసూలును నిలుపు చేస్తూ న్యాయమూర్తి ఉత్తరువు చేశారు.

రానున్న మా సంలోను, తర్వాత ఉద్యోగుల వేతనాల నుండి కాంట్రిబ్యూషన్ కార్యాయిల భీమా పథకంక్రింద డబ్బు వసూలు చెయ్యకుండాను రిట్ దరఖాస్తుపై కోర్టు తుది విర్ణయం యిచ్చేవరకు కార్యాలయం మామూలుగా యిచ్చే వైద్యసౌకర్యాలు తొలగించే పట్టు యూనియన్ తర్వాత తీసుకుంటుంది.

శ్రీ దినేష్‌సింగ్‌తో జిప్‌కోప్ భేటీ

న్యూఢిల్లీ, జనవరి 22

భారత్ - బల్గేరియాల మధ్య వాణిజ్యాన్ని విస్తృతం చేసే అవకాశాలపై నేడు ఇక్కడ బల్గేరియా ప్రధాని జిప్‌కోప్ భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌ల మధ్య చర్చలు జరిగాయి.

అరగంటసేపు జరిగిన చర్చల్లో ఉభయ దేశాలమధ్య వాణిజ్యం బాగా పెరిగిందని శ్రీ దినేష్‌సింగ్ అన్నాడు.

బల్గేరియా ఎంత యూరియాను ఎగుమతి చేసినా భారత్ దిగుమతి చేసుకోగలదని శ్రీ సింగ్ అన్నారు.

భారత్‌తో ఇంకా యితర వస్తువులలో వాణిజ్యం జరపాలని బల్గేరియా ఆకాంక్షిస్తున్నదని జిప్‌కోప్ అన్నాడు.

భారత్ - బల్గేరియా ఔషధ కర్మాగారం

బల్గేరియా ప్రధాని జిప్‌కోప్‌చే హర్యానాలో శంకుస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 23

ఇక్కడకు సుమారు యిరవై మైళ్ళ దూరంలోగల ఫరీదాబాదులో భారత - బల్గేరియా దేశాలు కలసి నిర్మిస్తున్న ఔషధ కర్మాగారానికి బల్గేరియా ప్రధాని టోడర్ జివ్‌కోప్ నేడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, యీ ఒడంబడికద్వారా వ్యాధులపై విజయం సాధించటమేకాక, భారత - బల్గేరియా మైత్రీ బంధాన్ని దృఢతరమొనర్చటం కూడ జరుగుతుందని బల్గేరియా ప్రధాని అన్నారు.

1967 లో భారత ప్రధాని ఇందిరాగాంధీ బల్గేరియా సందర్శనం తదుపరి యీ రెండు దేశాలమధ్య మైత్రి త్వరితగతిని పెంపొందుతున దని జివ్‌కోప్ పేర్కొన్నారు.

ఈ ఔషధ కర్మాగారంలో బల్గేరియాకు చెందిన కెక్స్ ఎక్స్‌పోర్ట్ సంస్థకు 49 శాతం 'క్యూర్‌వెల్' అనే భారతీయ ప్రైవేటు సంస్థకు 51 శాతం వాటాలు వుంటాయి.

క్యూర్‌వెల్ సంస్థలో ఒక వ్యాపార స్తుడు యిద్దరు డాక్టర్లు భాగస్వాములు.

శ్రీమతి ప్రసవించిన తదుపరి మాయ ఎందుకూ పనికిరాదని, మన దేశంలో

(మిగతా 2 వ పేజీలో)

తెలంగాణా విద్యార్థి సమ్మె విరమణ

హైదరాబాద్, జనవరి 23

తెలంగాణా రక్షణలపై ప్రభుత్వం ప్రతిపక్షాల మధ్య కుదిరిన ఒప్పందం దృష్ట్యాను, ప్రభుత్వ సర్వీసులలోనికి తెలంగాణా వ్యక్తుల రిక్రూట్‌మెంట్ విషయంలో వయోపరిమితి సడలింపుకు పరిశీలనకు ముఖ్యమంత్రి అనుకూలతను తెలిపినందున తెలంగాణా రక్షణల అమలు ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ నేడు సమ్మె విరమించింది.

శ్రీ వెంకట్రామరెడ్డి నాయకత్వానవిద్యార్థి ప్రతినిధివర్గం నేటి ఉదయం ముఖ్యమంత్రివి కలుసుకున్నది. రివెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు, సహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డిహాడా ఆ వర్గాల సందర్భంలో వున్నారు.

ప్రత్యేక తెలంగాణా వాదుల నినాదాలకు మోసపోవడదని, ఆ నినాదాలు దీహింద రానివేగాక ప్రమాదకరమైనవి కూడా నవి శ్రీ వెంకటరామరెడ్డి విద్యార్థులకు విజ్ఞప్తి చేశాడు. ఉద్రేక స్వభావాలకు లొంగకుండా దనికోరారు.

ఆందోళన సందర్భంగా విద్యార్థులపై బనయించిన కేసులన్నింటిని తక్షణం ఉప సంహరించాలని, అల్యాచారాలు జరిపిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.

స్టూడెంట్స్ యూనియన్ ప్రతినిధులు

హైదరాబాదు, జనవరి 23

తెలంగాణా విద్యార్థి కోర్కెలను ప్రభుత్వం ఆమోదించిన దృష్ట్యా సమ్మెను విరమిస్తూ హైదరాబాదుస్టూడెంట్స్ యూనియన్ నేడు పిలుపిచ్చింది.

హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్

(మిగతా 2 వ పేజీలో)

శ్రీమతి నినాపాపోవా

సోవియట్ ప్రతినిధివర్గం హైద్రాబాద్‌కు నేడే

హైద్రాబాద్, జనవరి 23

సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం శ్రీమతి నినాపాపోవా నాయకత్వాన శేష ఉదయం (24 వ తేదీ) ఇక్కడకురానున్నది.

ఈ ప్రతినిధివర్గ నాయకురాలు వినాపాపోవా సుప్రీం సోవియట్ సభ్యురాలు.

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రుల ఐక్యతను భగ్నంచేసే సమ్మెలకు పూనుకోకండి

విజయవాడ విద్యార్థి నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 23 భంగానికి ప్రతిపదగా తెలంగాణాలో ప్రత్యేక తెలంగాణా, ప్రత్యేక ఆంధ్ర తెలంగాణా రక్షణల ఉద్యమం ప్రారంభలాంటి సంకుచిత స్వభావంతో కూడి మయింది. యిది, ఆసరాగా ప్రత్యేక తెలం ఉద్యమాలు అన్నదమ్ములమైన ముక్కోటి గొడవ వినాదం కూడా కొన్ని స్వార్థపర అంధ్రుల సమైక్యత విచ్ఛిన్నానికి మాత్రమే వర్ధిల్లా యిచ్చాయి.

ఈ సమస్యపై ఆంధ్ర ప్రదేశ్‌లో అన్ని కాంగ్రెస్ పార్టీలు ఒక ఏకగ్రీవ అంగీకారానికి గత కొలది రోజులుగా ఆంధ్ర ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు చేసినవాగ్దాన

[మిగతా 2 వ పేజీలో]

కె. కళ్యాణరావు & కంపెనీ

సమర్పించు

శ్రీ కాళహస్తి మహత్యం

వ్యాఖ్యానం :

నటసామ్రాట్ పద్మశ్రీ

అక్కినేని నాగేశ్వరరావు

పాటలు :

నటీ శిరోమణి సావిత్రి

సంగీతం :

యస్. రాజేశ్వరరావు

ఈ దినుప కేంద్రములలో 24-1-69 ఉ॥ 10 గం॥ ఆటతో

కళావాణీ మూవీస్‌వారి "మద్రాసు టు హైదరాబాద్"

చిత్రము లో ప్రతి ఆటకు ప్రదర్శింపబడును.

1. విజయవాడ - నిరూపా పిక్చర్ ప్యాలెస్
2. గుంటూరు - కృష్ణా పిక్చర్ ప్యాలెస్
3. వెంకాగ్ - రామకృష్ణా పిక్చర్ ప్యాలెస్
4. నెల్లూరు - న్యూ టాకీస్
5. రాజమండ్రి - కృష్ణా పిక్చర్ ప్యాలెస్
6. కాకినాడ - ప్యాలెస్ టాకీస్
7. తెనాలి - గెయిటీ థియేటర్
8. భీమవరం - గోవర్ధన్ పిక్చర్ ప్యాలెస్
9. అమలాపురం - కమలేశ్వరటాకీస్

25—1—69 నుండి

10. మచిలీపట్నం - దుర్గామహల్

రాయల రిలీజ్

మా తండ్రిగారు

శ్రీ వల్లూరు

పూర్ణచంద్రరావుగారు

గత 16-1-69 గురువారం రాత్రి 12 గంటలకు స్వర్గస్థులైరి. పెద్దకర్మ ది 26-1-69 ఆదివారం బృందావన కాలనీలో మా స్వగృహమందు జరుగును.

ఇట్లు,

వల్లూరు బసవయ్య

,, రవీంద్రనాథ్‌బాబు

,, శివనాథ్‌బాబు

,, అశోక్ బాబు.

పటమటలంక, 20—1—'69.





ఢాకాలో 50 వేల యువకులప్రదర్శన

తరువాయి జనవరి 23 జరిపారు.

ఢాకాలో గత సోమవారం నాడు జరిగిన ప్రదర్శనలలో అయూబ్ ప్రభుత్వం ఒక యువకుణ్ణి కాల్చి చంపినందుకు నిరసనగా నిన్న యిక్కడ 50 వేల మందికిపైగా యువకులు వందలాది మంది యువతులు ముందు నడవగా పాదదాసులై బ్రహ్మాండమైన సంతాప ప్రదర్శన జరిపారు.

ఇద్దరికి మించి ఒకచోట చేరటంపై నిషేధం విధించినందున ఈ ప్రదర్శనలు యిద్దరిద్దరు ఒక జట్టుగా ఈ ప్రదర్శన జరిపారు.

కళాశాల భవనాలపై, తరగతి గదులపై నల్ల బెండాలను ఎగురవేశారు. మూడురోజుల పాటు విద్యార్థులు విద్యాసంస్థ లన్నింటినీ బహిష్కరించి సంతాపదినాలుపురుపుకున్నారు.

ఈ సంతాప ప్రదర్శన ఆదుగుతున్నంత వరకూ ఆయుధాలతో సన్నద్ధంగా వున్న పాక్ సైనికులు ప్రదర్శన ఇప్రక్కలా బారులుతీరి కావలా వున్నారు.

రావల్పిండిలో లారీఛార్జి

మృతుడిపుని ఆత్మశాంతికై ప్రార్థనలు

జరిపిన అనంతరం రావల్పిండిలో ప్రదర్శన సాగించడానికి ప్రయత్నించిన విద్యార్థులపై పోలీసు లాఠీఛార్జీ జరిపారు.

సింధ్ హైదరాబాద్‌లో ప్రదర్శకులకూ పోలీసులకూ మధ్య సంఘర్షణ జరిగింది పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు రావల్పిండిలోని అనేక ప్రాంతాలలో నిన్న పోలీసులకూ, విద్యార్థులకూ సంఘర్షణలు జరిగాయి. ఈ ప్రదర్శనలను అణచడానికి పోలీసులకు సర్వాధికారాలూ దఖలు చేయబడినాయి

పోలీసులు ప్రతి యింటిలోకి జొరబడి వుపుపులను అరెస్టు చేయడానికి పోలీసులకు అధికారాలిచ్చారు. రావల్పిండిలో ఛారీ ఎత్తున పోలీసు బలగాలు సమీకరింపబడినాయి.

ప్రదర్శకులు ఒక లారీని తగులబెట్టారు. ప్రభుత్వ ఆనుకూల ఉర్దూ దినపత్రిక 'హోహిస్తాన్' కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. ఈ పత్రిక కార్యాలయంలో పనిచేసే కార్మికులందరూ మేడపైకి పారిపోగా ప్రదర్శకులు ఆ కార్యాలయంలోని సామగ్రినంతా వీధిలోకి ఈడ్చి తగులబెట్టారు.

పోలీసులు ఈ సందర్భంగా ఛారీ ఎత్తన ప్రదర్శకులను అరెస్టు చేశారు.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా తాడేపల్లి గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన సైజులుగల సిమెంటు పైపులు సప్లయిచేయుటకు ది 29—1—69 న సాయంకాలం 3 గంటలకు సీలుచేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. అదేరోజు సాయంకాలము 3-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ఇతర వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

నెం.	సైజులు వివరము	ధరావతు
1.	(a) 1 అ. డ. మీ. గల పైపులు (b) 1½ అ. డ మీ. గల పైపులు (c) 2 అ. ఉ. మీ. గల పైపులు	రూ. 100-00

N. B. 1. గవర్నమెంటువారిచే ఆనుమతిపొందిన ఫరమునుండి మాత్రమే తీసుకొనబడును.

2. టెండరు షెడ్యూలు ఫారము 18 1-00 చెల్లించి పొందవచ్చును.

[నం.] సి హెచ్. తిరిపాలు,
కార్యనిర్వాహణాధికారి.

తైకలూరు గ్రామ పంచాయతీ

వేలం ప్రకటన

Roc No. 119]69 A 1 Dated 18—1—1969

కృష్ణాజిల్లా తైకలూరు గ్రామ పంచాయితీకి సంబంధించిన ఈ దిగువ సంతలలో 1969 - 70 సంవత్సరమునకు దినుసు వసూలుచేసుకొను హక్కు ది 12—2—1969 బుధవారం ఉదయం 10.30 గంటలకు తైకలూరు గ్రామపంచాయితీ ఆఫీసువద్ద నదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే బహిరంగ వేలం చేయబడును. పాటలో పాల్గొన దలచినవారు ఎంచాయితీ షరతులకు లోబడి, పాట పాడుటకు ముందు తమ సాల్వెన్సీ మరియు ఇన్‌కంటైక్స్ సర్టిఫికెట్ దాఖలు చేయవలయును. మరియు నిర్ణయించిన డిపాజిట్లు చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవలెను.

క్ర. నెం.	వివరము	ధరావతు
1.	మంగళవారపు సంత	రు. 1000.00
2.	రోజువారీ కూరల సంత	100.00
3.	రోజువారీ మత్స్య, మాంసం మరియు పశువుల అమ్మక సంత	100.00
4.	రోజువారీ గ్రుడ్ల సంత	100.00
5.	జంతు వధశాల	100.00
6.	శనివారపు ఎతువుల సంత	100.00
7.	శ్రీ వీరం సంజీవరెడ్డి మార్కెట్ బిల్డింగ్సులోని గదుల వీజుకు తీసుకొనుట - ఒక్కొక్క దానికి	60.00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయితీ తైకలూరు.

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్

పబ్లిక్ వర్క్స్ - డిపార్టుమెంటు

నెంబరు: 7246/ ఆర్. బి. టి. 5/69 - 2

ఈ దిగువ నెంబర్లలో ఇవ్వబడిన చిట్ పెండరు నోటీసు మార్పుచేయబడినది.

వివరాలు				
నెం.	(1) నెం. 7246/ ఆర్. బి. టి. 5/68 - 1	తారీఖు	16—12—1968	
	(2) 277/ .. 5/68 - 2	..	16—12—1968	
	(3) 285/ .. 5/68 - 2	..	5—12—1968	

ఈ క్రింద తనవరచిన పనులు మరియు, పెంపు షరతులు స్వీకరించు ఆఖరి తారీఖు మొదలగునవి ఈ క్రింది విధముగా మార్చబడినది.

1. (ఎ) [మహబూబ్ నగర్ జిల్లా] మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి రోడ్డుపై మైలు 8/0 నుండి 14/0 వరకు రీ సర్ఫేసింగ్ కొరకు మెటల్ సేకరించుట, మరియు సర్ఫేస్ డ్రస్సింగ్ సీల్‌కోటింగు కొరకు ఇసుక సేకరించుటకు రు. 2,600
   (బి) డిటో మైలు 14/0 నుండి 20/4 వరకు డిటో రు. 2.500
   (సి) డిటో మైలు 20/4 నుండి 26/0 వరకు డిటో రు 2.500
2. మహబూబ్‌నగర్ జిల్లా, హైదరాబాద్ - బెంగుళూరు రోడ్డుపై మైలు 47/0 నుండి 59/0 వరకు రీ సర్ఫేసింగ్ కొరకు మెటల్ సేకరించుట, సర్ఫేస్ డ్రస్సింగు మరియు, సీల్ కోటింగు కొరకు ఇసుక సేకరించుట రు. 2 700
3. డిటో మైలు 109/0 నుండి 112/1 వరకు రు. 5,300
4. పెండరు షరతులు స్వీకరించు ఆఖరి తారీఖు 28—1—1969
5. పెండరు షరతులు అమ్ము తారీఖు 25—1—69, మరియు 27—1—69
6. పెండరు షరతులకొరకు ధరఖాస్తు ఇవ్వు ఆఖరి తారీఖు 24—1—69

మిగతా వివరాలు మార్తము ప్రకటించిన విధముగా వుండును.

(సం) కె. కృష్ణమోహన్ రావు,
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
(ఆర్. అండ్ బి) మెదక్ వర్కిల్ - హైదరాబాద్.

రామే సేవక్ యాదవ్ పరిస్థితి మెరుగుదల

లక్నో, జనవరి 23

యస్.యస్.పి. నాయకుడు రామ్ సేవక్ యాదవ్ పరిస్థితి నేటి ఉదయం కొంత మెరుగైంది. విన్న రాత్రి హఠాత్తుగా ఆయనకు రక్తపోటు ఎక్కువైంది.

రాత్రి బాగా నిద్ర పట్టడంతో, ఆయన రక్తపోటు మామూలు పరిస్థితికి వచ్చిందని బలరాంపూర్ అసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ యన్. మిశ్రా చెప్పారు.

కాని ప్రమాదంలో యాదవ్ తీవ్రంగా గాయపడటంతో, ఆయనను వికిత్స నిమిత్తం అసుపత్రిలో చేర్చారు.

విశాఖవద్ద సముద్రంలో ఒండ్రు కపలిక పరిశీలన

బొంబాయి, జనవరి 23

విశాఖపట్నం పోర్ట్ హార్బర్ ప్రాజెక్టు ప్రాంతంలోని సముద్రంలో ఒండ్రుమట్టి కదలిక ఏ పద్ధతిలో సాగుతుందో విశ్లేషించి దానికి రేడియో ట్రేసర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ట్రాంబేలోని భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం బోపోవో డివిజన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు 'న్యూక్లియర్ ఇండియా' బులెటిన్ తెలుపుతూ వుంది.

ఈ కార్యక్రమంలో స్కాండియంను క్రేసర్‌గా ఉపయోగిస్తారు. సముద్రతలం మీద బంగారు కదలికతను సీటింగ్‌లోని డిపెక్టర్ల సహాయంతో తెలుసుకుంటారు.

పుదుచ్చేరిలో

సోవియట్ సాంస్కృతిక బృందానికి పౌర సన్మానం

పుదుచ్చేరి, జనవరి 23

సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గానికి నిన్న రాత్రి పుదుచ్చేరి మునిసిపాలిటీ పౌరసన్మానం జరిపింది.

ప్రతినిధివర్గంలో ఆగ్నేయాసియా సోవియట్ సాంస్కృతికసంఘ అధ్యక్షులు డాక్టర్ లుబుమ్మోవా, విసాపోపోవాలు కూడా వున్నారు. పౌరసన్మానానికి పుదుచ్చేరి మేయర్ శ్రీ ఇ. గొవిట్ట అధ్యక్షత వహించారు.

భారత - సోవియట్ సాంస్కృతిక సంఘ జాతీయ కౌన్సిల్ అహ్వానంపై యీ ప్రతినిధివర్గం భారత్‌లో పర్యటిస్తోంది.

తమ ప్రతినిధివర్గం పెట్ల ప్రదర్శించిన సౌహార్దతకు, విసాపోపోవా అభివందనలు తెలుపుతూ గాంధీ శతజయోత్సవాలు పెద్ద యెత్తున సోవియట్ యూనియన్‌లో జరిపేందుకు జరుగుతున్న కృషిని వివరించారు.

ఇదే సందర్భంగా భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం నిన్ననగర జరిపింది. శ్రీమతి నరస్వతీ సుబ్బయ్య అధ్యక్షత వహించారు. భారత-సోవియట్ సాంస్కృతిక సంఘ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొంటూ రెండుదేశాలమధ్య సహన్యావహనను, స్నేహాన్ని పెంపొందించడంలో తోడ్పడుతున్న సోవియట్ యూనియన్‌లోని భారతీయులను ఆమె కొనియాడారు.

ప్రతినిధివర్గ గౌరవార్థం, మద్రాసు ఇస్కస్ శాఖచే స్థానిక అశోక హోటల్‌లో అరాత్రి విందు ఏర్పాటుచేయబడింది. ఈ సందర్భంలో మద్రాసు ఇస్కస్‌కు తరపున జనవరి 22 వ తేదీన 61 వ వసంతత్సరంలో అడుగిడబోతున్న శ్రీమతి పొపోవాకు ప్రేమ సూచకంగా "తంజావూరు ప్లేటు" బహూకరించబడింది.

మద్రాసులో నినా పొపోవా

మద్రాసు, జనవరి 22

భారత సోవియట్ సాంస్కృతిక సంఘ ఆహ్వానంపై భారత దేశంలో పర్యటిస్తున్న సోవియట్ ప్రతినిధివర్గం, శ్రీమతి నీనా పొపోవా నాయకత్వాన నిన్న ఇక్కడికి తిరువనంతపురంనుండి వచ్చారు.

ఈ ప్రతినిధివర్గంలో, సోవియట్ - భారత సాంస్కృతిక సంబంధాల సంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి లుబోమ్యుదోవా, కార్యవర్గ సభ్యురాలు శ్రీ వి. దనిలోవ్ వున్నారు. వైసంఘ అధ్యక్షులు శ్రీ నికొలాయ్ త్సిత్సిన్ కూడా యీ ప్రతినిధివర్గంలో సభ్యులు ఆయన ఆనారోగ్య కారణంవల్ల యిక్కడికి రాలేక పోయారు.

విమానం రావలసిన నిర్ణీత కాలానికి ఒక ఆరగంట ముందుగానే స్థానిక ఇస్కస్ శాఖ సభ్యులు, మద్రాసులోని సోవియట్ పౌరులు, సోవియట్ సమాచారశాఖ ఉద్యోగులు, కొన్ని కార్మికసంఘాల కార్యకర్తలు పూలమాలలతో విమానాశ్రయానికి చేరుకొన్నారు.

మద్రాసులోని సోవియట్ కాన్సుల్ జనరల్ శ్రీ జి కవేరిన్ ప్రతినిధివర్గానికి తొలుత స్వాగతం పలికారు. తమిళ ఇస్కస్ తరపున ఇస్కస్ ఖాతీను కార్యదర్శులలో ఒకరైన శ్రీ కాట్రగడ్డ గంగయ్య, తమిళనాడ్ ఇస్కస్ ఎథాన కార్యదర్శి శ్రీమతి కల్యాణి కుమార మంగళం, మద్రాసు ఇస్కస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. టి వ వ మా మై న హా య కార్యదర్శి శ్రీ పి. సుబ్బయ్య తదితరులు ప్రతినిధి వర్గాన్ని బహుళంగా పుష్పమాలా లంకృతులను చేశారు. సోవియట్ బాల బాలికలు శ్రీమతి పొపోవాకు పుష్పగుచ్ఛము లను సమర్పించారు.

వ్యక్తిగా విశేషకృషి వ్రక్షులకు సమాజాన మిస్తూ, శ్రీమతి పొపోవా, సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొంటూ రెండుదేశాలమధ్య సహన్యావహనను, స్నేహాన్ని పెంపొందించడంలో తోడ్పడుతున్న సోవియట్ యూనియన్‌లోని భారతీయులను ఆమె కొనియాడారు.

ప్రతినిధివర్గ గౌరవార్థం, మద్రాసు ఇస్కస్ శాఖచే స్థానిక అశోక హోటల్‌లో అరాత్రి విందు ఏర్పాటుచేయబడింది. ఈ సందర్భంలో మద్రాసు ఇస్కస్‌కు తరపున జనవరి 22 వ తేదీన 61 వ వసంతత్సరంలో అడుగిడబోతున్న శ్రీమతి పొపోవాకు ప్రేమ సూచకంగా "తంజావూరు ప్లేటు" బహూకరించబడింది.

భారత్ - హంగరీల మధ్య పారిశ్రామిక సహకారంపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 22

హంగరీ రాజధాని బుడాపెస్ట్, యంత్ర పరిశ్రమ మంత్రి డాక్టర్ గ్యులావేదోర్స్, కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహమ్మద్‌తో నేడు యిక్కడ రెండు గంటలపాటు సమావేశం జరిపారు.

ఉభయ దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలపైన, ఉత్పత్తి శక్తిని పెంచడానికి సంయుక్తంగా కృషిచేసేందుకు ఎక్కడెక్కడ అవకాశాలున్నదీ ఉభయులూ వివరంగా చర్చించారు.

హైప్రెషర్ గాస్ సిలెండర్లు ఉత్పత్తిచేసే ప్రాజెక్టులో హంగరీ సహకరించేందుకు అవకాశం వున్నట్లు వ్రకాశ్ సంఘం వ్యక్తం చేసినట్లు సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఆ ప్రాజెక్టు స్థాపన పరిశీలనా లలో చేరవలసిందిగా ఆహ్వానించారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యంలో గల సమతూకాన్ని హంగరీ మంత్రి ప్రస్తావించి, గత సంవత్సరం భారత్‌కు అనుకూలంగా వుందని అన్నారు. ఉభయదేశాల మధ్య సహకారాన్నిదీర్ఘ కాలిక అంశంగా తీసుకోవాలని, వచ్చే 10, 15 సంవత్సరాల్లో ఉభయదేశాల మధ్య సంబంధాలు సమానస్థాయికి వస్తాయని కేంద్రమంత్రి అన్నారు. ఈ లక్ష్యసాధనకు ఉభయదేశాలు కృషిచేస్తాయి.

ఉపరాష్ట్రపతికి బల్గేరియా ప్రధాని ఆహ్వానం

న్యూఢిల్లీ, జనవరి 22

బల్గేరియా ప్రధాని టోడోర్ జివ్‌కోవ్ భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని నేటి సాయంత్రం కలుసుకుని అరగంటపేపు సంభాషించారు.

బల్గేరియా రావలసిందిగా ఆయన గిరిని ఆహ్వానించాడు. అందుకు గిరి సమ్మతించాడు.

కుటుంబ నియంత్రణతోసహా వివిధ అంశాలపై ఉభయులు పరస్పరం అభిప్రాయాలు తెలుసుకున్నారు.

భారత్ విధానం నిర్దుష్టంగాను, హేతుబద్ధంగాను ఉన్నట్లు, భారత ప్రజలు శాంతి కాముకులని, కష్టపడినిచేస్తారనీ బల్గేరియా ప్రజలు భావిస్తున్నట్లు ఆయన చెప్పారు శాంతి, అభ్యుదయాలకు బాండ్ ప్రతీక అని భారత్‌పట్ల తమదేశానికి గౌరవంకలదనీ యిప్పుకోవ్ అన్నారు.

కేరళలో డ్రైసెల్ బ్యాటరీ ఫ్యాక్టరీ

జపాన్ సహకారంతో

తిరువనంతపురం, జనవరి 23

జపాన్ సహకారంతో డ్రైసెల్ బాటరీలను తయారుచేసే ఫ్యాక్టరీని కేరళలో ఏప్రిల్ నెల 14 వ తేదీనుంచి ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఎగ్రికమల మంత్రి శ్రీ టి. వి. థామస్ నేడు శాసన సభలో వెల్లడించారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ జపాన్ సహకారంలో లాంపుల తయారీ ఫ్యాక్టరీని ఇదివరకే రాష్ట్రంలో స్థాపించడం జరిగిందని మంత్రి చెప్పారన్నారు.

ఈ సందర్భంగా పరిశ్రమ నెలకొల్పే విషయంపై జపాన్ పారిశ్రామిక వేత్తలతో సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన తెలియ జేశారు.

భారత్ - బల్గేరియా కర్మాగారం

[1 వ పేజీ తరువాయి]

పాకెయ్యడం ఆవశ్యం. అటువంటి మాయను బహుళ సంఖ్యలో ఆస్ట్రలియ నుండి సేకరించి రెఫ్రిజిరేటర్లలో పెట్టి విమానాల్లోనో, లారీల్లోనో యీ కర్మాగారానికి తీసుకువస్తారు. ఆ మాయ నుండి 'గామా గ్లొబ్యులిన్'ను తయారుచేస్తారు.

ఈ కర్మాగార నిర్మాణానికి ఖమారు రు. 70 లక్షలు ఖర్చవుతుంది.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ బల్గేరియా ప్రధానికి స్వాగతం చెప్పుతూ, భారతదేశానికి బల్గేరియా సాంకేతిక సహకారంముఖ్యంగా పారిశ్రామిక రంగంలో-అమూల్యమైనదిగాను, పరస్పర మైత్రిని పెంపొందించేదిగాను అభివర్ణించారు.

రోగ కారక క్రిములను నిర్మించటానికి తోడ్పడే 'గామా గ్లొబ్యులిన్'యాంప్యూలు ఒక్కొక్కటి రు. 50 ధరతో భారత చేరలోనే తయారైన నాడు అవి రు. 8 కు లభిస్తుంది.

ఇటువంటి పౌధర కర్మాగారాల్లో ప్రపంచ మంతట్లోను యిదే పెద్దది. ఇక్కడ ఏటా రు. 1 కోటి విలువైన గామాగ్లొబ్యులిన్ తయారవుతుంది.

ఇక్కడ తయారయ్యే మొత్తం ఔషధాల్లో 50 శాతాన్ని బల్గేరియా దిగుమతి చేసుకుంటుంది. తద్వారా భారతదేశానికి ఏటా రు. 40 - 50 లక్షల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది.

కుష్ఠురోగ నిర్మూలన రంగంలో గిరోత్ దేశ చుట్టాన్ని చిత్రించే ఒకదంతపు శిల్పాన్ని హర్యానా ముఖ్యమంత్రి బల్గేరియా ప్రధానికి బహూకరించారు.

విస్తరణాధికారి దుశ్చర్య

జనగాం, జనవరి 23

జనగాం పంచాయితీ సమితి విద్యా విస్తరణాధికారి అన్నదుర్లా. వి. సత్యనారాయణ అనే ఉపాధ్యాయునిపై తరగతి గదిలో చేయిచేసు కున్నాడు.

ఆ విద్యాధికారి అసభ్య ప్రవర్తనకు జడిసి మహిళా ఉపాధ్యాయినులు తరగతి గదులను మూసివేసుకున్నారు.

ఆ విద్యా విస్తరణాధికారి తన్నుపు ప్రవర్తనల దృష్ట్యా అతన్ని బదిలీ చేయవలసిందిగా పంచాయితీ సమితి అధ్యక్షుడు గతంలో జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. అయితే ఇంతవరకు ఎటువంటిచర్యా తిసుకోబడలేదు. ఆయన సమితిలో ఒక వర్గం మద్దతుతో పని చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. మతతత్వ భావాలను ప్రచరిస్తున్నారు.

(వి. వి)

ఆంధ్రేతర ఉద్యోగులకు తెలుగులో శిక్షణ

తెలుగు అకాడమీచే

హైదరాబాద్, జనవరి 23

తెలుగుభాష మాట్లాడటం తెలిసి, రాయడం తడవనులేని ఆంధ్రేతరోద్యోగులకు శిక్షణ ఇచ్చేవిధం తెలుగు అకాడమీ శిక్షణా తరగతులను ప్రారంభించ నున్నది.

ఈ తరగతులు ఫిబ్రవరి మూడవ శేదీ నుంచి హిమాయత్‌నగర్‌లోని తెలుగు అకాడమీలో ప్రారంభమవుతాయి. ఈ శిక్షణ ఆరు వారాలపాటు ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు జరుగుతుంది. దీనికి రుసుములేదు,

నినా పాపోవా

(1 వ పేజీ తరువాయి)

సోవియట్ మహిళానంఘ అధ్యక్షవర్గ సభ్యురాలు. అంతర్జాతీయ మహిళా సమూహ్య ఉపాధ్యక్షురాలు. విదేశాలతోటి మైత్రి, సాంస్కృతిక సంబంధాలకై ఏర్పడిన సోవియట్ సంస్థల యూనియన్‌కు ఆమె అధ్యక్షురాలు. ఆమె సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో సభ్యురాలు కూడాను.

ప్రముఖ ప్రజానాయకురాలైన రంమె ఒక కార్మిక కుటుంబంలో పుట్టారు. చిన్న వయస్సులోనే తల్లిదండ్రులు మరణించారు. తర్వాత తన సోదరితో ఒక ఆనాథ బాలకరణాలయంలో పెరిగారు.

విద్యార్థినిగా వున్నప్పుడూ, తరువాత ఉపాధ్యాయినిగా పని చేసినప్పుడూ కూడా ఆమె అర్థనైజరుగా అసాధారణ కౌశల్యం కనబరచారు.

1941 సెప్టెంబరు నెలలో సోవియట్ మహిళా ఫాసిస్టు వ్యతిరేక కమిటీకి సభ్యురాలుగా ఆమె ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. 1945 లో పాపోవా ఈ కమిటీకి అధ్యక్ష రాలుగా ఎన్నుకోబడ్డారు.

1947 నవంబరు 26 న పారిస్‌లో అంతర్జాతీయ మహిళా మహాసభ జరిగింది దానికి నినాపాపోవా నాయకత్వాన సోవియట్ ప్రతినిధివర్గం హాజరు అయింది.

ఆనేకు 1953 లో అంతర్జాతీయ లెనిన్ బహుమతి ఇవ్వబడింది.

1958 లో విదేశాలతో మైత్రి, సాంస్కృతిక సంబంధాల, సోవియట్ సంస్థల యూనియన్ ఏర్పరచబడినప్పుడు నినాపోపోవా దానికి అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డారు.

పారిస్, జనవరి 22

పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు నార్వే అగ్రరాజ్యాల సమావేశం జరపాలన్న ప్రతిపాదన విషయమై ఫ్రెంచి ప్రభుత్వం మిగిలిన దేశాలతో చర్చలు జరుపుతున్నదని విదేశాంగ మంత్రి మైఖేల్‌డ్రీ నేడు మంత్రి వర్గ సమావేశంలో చెప్పారు.

అయూబ్ సందేశంపట్ల ఢిల్లీవర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 23

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు అవసరమైన ఉమ్మడి యంత్రాంగ నిర్మాణం విషయంలో భారతదేశం ముందడుగేసేందుకు, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న పంపిన సందేశం ప్రోద్బలకరంగా ఉందని భారత అధికారవర్గాలు ఆశాభావాన్ని ప్రకటించాయి.

భారత - పాకిస్తాన్ దేశాల మధ్య పరిష్కరించబడకుండా మిగిలివున్న సమస్యలు పరిష్కారానికిగాను పాకిస్తాన్ తన వంతు బాధ్యతను విస్మరిస్తుందని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి పంపిన సందేశంలో అయూబ్‌ఖాన్ హామీ ఇచ్చారు.

తాష్కెంటు ప్రకటన మూడవ వార్షికోత్సవ సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధీ పంపిన సందేశానికి జవాబిస్తూ అయూబ్ యీ విషయం వేర్కొన్నారు.

ఆటువంటి ఉమ్మడి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడంతోబాటు వివాదాస్పద ఒకటి రెండు సమస్యలు సంతకాలు చేయాలని కూడా తన సూచన సంవత్సర సందేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ సూచించారు.

జనవరి 10 వ తేదీన పాక్ హైకమిషనర్ శ్రీ నజీర్ హైదర్ ద్వారా పంపిన సందేశానికి పాకిస్తానును డి యి ం ర నరకు జవాబేమీ రాలేదు.

శ్రీమతి ఇందిరాగాంధికి పంపిన సందేశంలో తాష్కెంట్ ప్రకటన రేకెత్తించిన ఆశాభావాలను రెండు దేశాలమధ్య పరిష్కరించబడకుండా మిగిలియున్న సమస్యలను సమాన పాయాలో సమరసమైన పద్ధతిలో పరిష్కరించు కోవటంద్వారా నెరవేర్చుటకు వమ్మునని, ఈ కృషిలో పాకిస్తాన్ తనవంతు బాధ్యతను నెరవేరుస్తుందని అయూబ్ తన సందేశంలో వేర్కొన్నారు.

ఫిబ్రవరి 3 న వ్యవసాయకళాశాలలు పునఃప్రారంభం

హైదరాబాద్, జనవరి 23

హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో గల ఆంధ్రవ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాలలు ఫిబ్రవరి 3 వ తేదీ సోమవారం తిరిగి తెరువ బడుతాయని విన్నయిక్కడ ప్రకటించబడింది.

ఈనెల 27 వ తేదీకి ఈ కళాశాలలు తిరిగి ప్రారంభమౌతాయని తొలుత ప్రకటించబడింది, కాని ఈ కళాశాలల్లోని సీనియర్ విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాలకు అధ్యయన వర్యటనలకు వెళ్ళివున్నందున ఈ శలవు కాలాన్ని పొడిగించడం జరిగిందని ఈ ప్రకటన వేర్కొన్నది.

గుజరాత్ ఉద్యోగుల జీతం పెంపు

అహ్మదాబాద్, జనవరి 23

పేమిషన్ సూచనలకు గుజరాత్ ప్రభుత్వ ఆమోదం లభించటంతో 1 లక్ష 27 వేల మంది గుజరాత్ ప్రభుత్వోద్యోగుల జీతాలు, 8 నుండి 18 వరకు పెరుగుతాయి.

ఈ జీతాల పెరుగుదల 78 వేల మంది ప్రాథమిక ఉపాధ్యాయులకు, 28 వేల మంది మాధ్యమిక ఉపాధ్యాయులకు, 32 వేల మంది పంచాయితీ ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీహితేంద్రదేశాయ్ విలేకర్లకు తెలిపాడు

హైదరాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె నిర్ణయం

హైదరాబాద్, జనవరి 23

"ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం బి. ఇ. కోర్సును వునరుద్ధరించాలన్న మా న్యాయమైన కోర్కెలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపుతున్న నిస్పృహాయ వైఖరి దృష్ట్యా, జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ విద్యార్థి యూనియన్, ఎథుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి యూనియన్‌తో కలిసి జనవరి 24 నుండి సమ్మె చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం కనిపించటలేదు" అని ఆ యూనియన్ నేతలు సంయుక్త ప్రకటన చేసింది.

తాము తన్నినవిధాన ఈ శ్రీవమైన చర్య తీసుకోవలసివచ్చినందుకు విచారిస్తున్నామని, మా డిమాండ్లను సకాలంలో ప్రభుత్వం కదలగలదని ఆనిస్తున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

సేథ్ గోవిందదాస్ రిట్ కొట్టివేత

న్యూఢిల్లీ జనవరి 23

అధికార భాషా బిల్లు. (1963) 1967 లో సవరించబడిన రూపంలో దాని చెల్లుబడిని సవాలు చేస్తూ, సేథ్ గోవిందదాస్ దాఖలు చేయుచున్న రిట్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి నేడు కొట్టివేసింది.

ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకోనడానికి కారణాలు లేవని ప్రధాన న్యాయమూర్తి చెప్పాడు.

హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ సదానంద్ నేడొక పత్రికా ప్రకటన చేస్తూ పైవిషయాన్ని తెలిపారు.

"తెలంగాణా ప్రజాపీఠానికి ప్రభుత్వం చేసిన అన్యాయాలను వ్యతిరేకంగా జయప్రదంగా సమ్మె నడిపిన తెలంగాణా కళాశాలు, హైస్కూళ్ళ విద్యార్థులను హైదరాబాద్ స్టూడెంట్సు యూనియన్ అభినందిస్తూ వుంది. ఈ ఆందోళన ఫలితంగానే అఖిల పక్ష నాయకులు ఈ అన్యాయాలకు పరిష్కార మార్గం రూపొందించారు"అని కార్యదర్శితమ ప్రకటనలో పేర్కొన్నారు

వివిధ కళాశాలలో యూనియన్ల కార్యనిర్వాహక వర్గ సభ్యులతో నేడు సమ్మెను ముఖ్యమంత్రి నిర్ణయాలను సమీక్షించి, ఆ నిర్ణయాలపై చర్చించామని, ప్రాంతీయ విభేదాలతో నిమిత్తం లేకుండా విద్యార్థులను చెల్చుకొనేందుకు రాసున్న విద్యాసంవత్సరంలో రెండు కొత్త కళాశాలలు మాత్రమే ప్రారంభించ బడతాయని, ప్రస్తుత కళాశాలల అభ్యున్నత విషయంలో యథావూర్వ పరిస్థితే వుంటుందని ముఖ్యమంత్రి మాకు హామీ యిచ్చారు.

ఉద్యోగాలలో చేరేవిషయంలో వయోపరిమితి రెండు సంవత్సరాలు పొడిగించ బడుతుందని హామీ యిచ్చారు. తెలంగాణా ప్రాంతంలో మరికొన్ని టీచర్ ట్రైనింగ్ కళాశాలను నైతం కొత్తగాప్రారంభించే విషయాన్నిపరిశీలించడానికి ముఖ్యమంత్రిఅంగీకరించాడు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల సస్పెన్షన్‌ను రద్దుచేసే విషయం కూడా వెంటనే పరిశీలిస్తానని చెప్పారు.

పై విషయాలవ్యవస్థాపన విద్యార్థులకోర్కెలు సాధించబడినందున ఆందోళనను విరమించాలని హైదరాబాద్ స్టూడెంట్సు యూనియన్ విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నది. అయితే తెలంగాణా ప్రజాపీఠానికి యిలాంటి అన్యాయాలు మరోమారు జరుగకుండా విద్యార్థులు అప్రమత్తులై వుండాలని విజ్ఞప్తిచేస్తున్నది.

స్వార్థపరులు రెచ్చగొడుతున్న ప్రత్యేక తెలంగాణా వినాదాల దుష్ప్రచారానికి ఆవేశ కావద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్

విశాలాంధ్ర

1969, జనవరి 24 శుక్రవారం

చిన్నతరహా పరిశ్రమలు

ఈ రోజే క్రిష్ణాజిల్లా డెవలప్‌మెంటు బోర్డు ఆధ్వర్యాన పారిశ్రామిక మహాసభ జరుగుతోంది. మంత్రులూ, ఉన్నతాధికారులూ హాజరౌతున్నారు. చిన్నతరహా పరిశమలకు సంబంధించిన అనేక సమస్యలు చర్చకు వస్తాయి.

పారిశ్రామికంగా వెనుకబడివున్న మన రాష్ట్రంలో, తీవ్ర నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటున్న సమయంలో ఈ చిన్నతరహా పరిశ్రమల ప్రాధాన్యత చాలా వుంది. రాష్ట్రం పారిశ్రామిక వంతమై, ప్రాంతీయ అసమానతలు తొలగాలంటే భారీపరిశ్రమలు నెలకొల్పుటం చాలా అవసరం. దానితోపాటు మధ్యరకం, చిన్న తరహా పరిశ్రమలు గూడా అభివృద్ధి కావలసి వుంటుంది.

భారీ పరిశ్రమలు ప్రభుత్వరంగంలో నెలకొల్పి వాటికి అనుబంధంగా వుండే పరిశ్రమలూ లేదా వాటి ఆధారంతో పెరిగే పరిశ్రమలూ ప్రైవేటురంగంలో ఎంతగానో పెంపొందించవచ్చు. భారీ - చిన్నతరహా పరిశ్రమలు ఒకదానికొకటి పూర్తణ పడవలసిన అవసరం లేకుండానే చేదోడు వాదోడుగా అభివృద్ధి చెందవచ్చు.

బెంగుళూరులో ప్రభుత్వరంగంలో నెలకొల్పబడిన హెచ్. యమ్. టి. ఆసరాతో అక్కడున్న పారిశ్రామికవాడలోని సుమారు 50 చిన్నతరహా పరిశ్రమలు నడుస్తున్నాయి.

అంతేగాదు. వ్యవసాయం ప్రధానంగావున్న మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో అధిక ఆదాయం వచ్చేవారి నుండి, పట్టణాల్లోని చిన్న వ్యాపారుల నుండి పెట్టుబడి సమీకరించాలి. జీవితావసర వస్తువులు కొని నిల్వచేసి అక్రమ లాభాలార్జించే మార్గాలకు మరలకుండా ఉత్పత్తి పెరుగుదలకు ఉపయోగపడే ఇలాంటి పరిశ్రమలలోనికి సమీకరించటం మన రాష్ట్రి ఆర్థికాభ్యున్నతికి ఎంతైనా అవసరం.

పంజాబు రాష్ట్రం ఈ విషయంలో ఎంతో ముందుంది. పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్రి మనకంటే ముందడుగు వేశాయి. మన రాష్ట్రం ఈ విషయంలో వెనకబడి వుందనే విషయం గమనిస్తే ఈ సమస్య ప్రాధాన్యత మనకు బోధపడుతుంది.

రాష్ట్రి ప్రభుత్వం 1956 లో పారిశ్రామిక వాడలను ప్రారంభించినపుడు ఎన్నో ముదిపాల ముచ్చట్లు చెప్పింది. తీరా అవి ఆచరణకు వచ్చేసరికి చెప్పుకోవటానికే సిగ్గుపడవలసిన దుస్థితి గోచరిస్తోంది.

500 పరిశ్రమల కోసం ప్రారంభించబడిన విజయవాడ పారిశ్రామికవాడలో 100 మాత్రమే నిర్మాణంలో వున్నట్లూ అందులో 6 మాత్రమే పనిచేస్తున్నట్లూ తెలుస్తోంది. ఈ పరిస్థితికి కారణం పరిశీలిస్తారా? రాష్ట్రంలోని ఇతర పారిశ్రామిక వాడల స్థితి గూడా ఇందుకు భిన్నంగా వుండదు. ఎంతగానో నోరూరే మాటలు చెబుతున్నా పీటి అభివృద్ధి ప్రోత్సాహకరంగా లేని కారణం గురించి ఆలోచించగలరా?

అసలు ఈ పరిశ్రమల ప్రారంభ సమయంలో కలిగించ వలసిన సదుపాయాలు కొన్ని వుంటాయి.

మొట్టమొదట పరిశ్రమలకు సంబంధించిన సాంకేతిక సలహా ఆయా స్థానిక పరిస్థితులకు అనువైనదిగా వుండాలి. అందుకు అనుభవజ్ఞులైన నిపుణులు ప్రాంతంయొక్క శీతోష్ణస్థితి, ముడిసరుకుల అందుబాటు, తయారైన వస్తువులకు తగిన మార్కెటు సదుపాయాలు పీటిని దృష్టిలో వుంచుకుని సలహా యివ్వటం ఒక విషయం.

తదుపరి యంత్రాల దిగుమతి, పెట్టుబడి వనరులు, విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా వంటి సౌకర్యాలు జాప్యం లేకుండా కలిగించటం రెండవ విషయం. సకాలంలో యంత్ర పరికరాలు దిగుమతికాకనో, విద్యుచ్ఛక్తి సరఫరా జరగకనో, నానా అగచాట్లకులోనైన ఘటనలు చాలావున్నాయి. ప్రస్తుతం విద్యుచ్ఛక్తి సప్లయికొరత అంతగా లేకున్నా విద్యుచ్ఛక్తిరేట్లూ, నిబంధనలూ యిబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇక మూడవ విషయం. ముడిసరకుల సప్లయి విషయమై దినగండంగా బ్రతికే పరిశ్రమలు లేకపోలేదు. విజయవాడలోనే ఆరేడు వందల టన్నుల దుక్క ఇనుము ఏటేటా కావలసిన పరిశ్రమకు 50 టన్నులకు మించి కోటా రాకపోతే ఆ పరిశ్రమ ఎంత కాలం బ్రతుకుతుంది? మరొకవైపు ముడిసరుకులు అసలు పరిశ్రమకు వినియోగించకుండానే అధికధరలకు దొంగమార్కెట్లో అమ్ముకునే ఉదాహరణలు ఎన్నిలేవు? స్టెయిన్‌లెస్‌స్టీల్, హారతి కర్పూరంలాంటి ఈకోటాలతో కుబేరులైనవాళ్లు ఎందరు లేరు?

తయారైన సరకులకు తగిన మార్కెటు సదుపాయాలు కలిగించడం నాల్గవ విషయం. ఈ సమస్యపై ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించకపోతే చిన్నతరహా పరిశ్రమలు ఆటుపోటులకు తట్టుకోవటం కష్టం. ఉత్పత్తియిన సరకుల హామీపై అడ్వాన్సు యిచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావాలి. ప్రభుత్వమే ఈ వస్తుపుల కొనుగోలుకు ఆర్డర్లిచ్చి, విదేశీ ఎగుమతులకు పూనుకోవాలి. దేశంలోని పారిశ్రామికోత్పత్తిలో మూడవ వంతుగా వున్న ఈ చిన్న పరిశ్రమల ఉత్పత్తిని గూడా విదేశీ ఎగుమతి సదుపాయాలు సమకూర్చాలి. పీటి నాణ్యత పెంచేందుకూ, రాయితీగా తయారుచేసేందుకు తగిన సాంకేతిక శిక్షణ ఏర్పాట్లు చేయవలసివుంది ఈ విషయాల్లో జపాన్ దేశంనుండి మనం నేర్చుకోవలసింది చాలా వుంది. డాక్టర్ లోకనాధన్ ఆధ్వర్యాన నియమించబడిన పరిశీలకబృందం 1968 జూన్‌లో సమర్పించిన నివేదిక కొన్ని లోపాలను చూపెట్టింది

ఈరోజు జరిగే మహాసభలో ఈ విషయాలపై చర్చించి తగిన నిర్ణయాలు చేసి ఆంధ్రదేశ పారిశ్రామికాభివృద్ధికి అనువైన మార్గాలను కొంతలోకొంతైనా ఆలోచించగలరని విశ్వసిస్తున్నాం. లాంఛనప్రాయంగా ఉత్సవం కాగూడదని మా సలహా.

స్మగ్లింగ్ ద్వారా ఆస్తులు పెంచుకున్న 'మగన్‌లాల్ చగన్‌లాల్ సామ్రాజ్యం'

"అధికారంలో అవినీతి పుడుతుంది. విశృంఖలాధికారంలో విశృంఖలమైన అవినీతి పుడుతుంది" అని సాధారణంగా రాజకీయ నిందలను గురించి చెప్పుకుంటాడు. కాని, అధికాధికారానికి కూడా సంపూర్ణంగా యీ సామెత వర్తించుతుంది. ఈ వాక్యంతో ప్రారంభమౌతుంది - మేనపలీ ఎంక్వైరీ కమిషన్ సమర్పించిన నివేదిక.

ఈ నివేదిక మన దేశంలోని ప్రధానమైన గుత్త కంపెనీల వ్యవహార విధానాలను గురించి తెలుపుతుంది. ఈ నివేదిక 72 - 73 పేజీల్లో కిర్లిక్ గ్రూపుసంస్థలు అభివర్ణింపబడ్డవి. ఈ గ్రూపులో 14 కంపెనీలు వున్నాయి. ఇటీవల 1964 ఏప్రిల్ 2 వ తేదీన మరో కంపెనీ యీ గ్రూపులో కలుపుకోబడ్డది. వీటిల్లో ఏడు కంపెనీలకు బక్కొక్క కంపెనీకి ఒక కోటి రూపాయలకు తక్కువకాని అస్తులున్నాయి ఒక్క అహమ్మదాబాద్ ఎలెక్ట్రిక్ కంపెనీకే రు. 20 కోట్ల 43 లక్షల ఆస్తులున్నాయి!

కిర్లిక్ పారిశ్రామిక సామ్రాజ్యం

ఇలా విస్తృతంగా పెరిగిపోతున్న యీ కిర్లిక్ పారిశ్రామిక సామ్రాజ్యాన్ని మగన్‌లాల్ - చగన్‌లాల్ కుటుంబం కొనడానికి లావా - దేవీ సంప్రదింపులు జరుగుతున్నాయి ఈ మగన్‌లాల్ - చగన్‌లాల్ కుటుంబమే స్టాండర్డ్ డ్రగ్ మాన్యూఫాక్చరింగ్ కంపెనీకి అధిపతులు. వాళ్ళు ఐదుగురన్న దమ్ములు — మగన్‌లాల్, లాల్జీ భాయ్, బోవట్ భాయ్, మోహన్ భాయ్, నీకుజీ భాయ్

ఈ కుటుంబం వాళ్ళ స్టాక్ మార్కెట్టుగూడా నడుపుతున్నారు ఆర్థిక మంత్రి మురార్జీగారి అనుంగు పుత్రుడూ, అంతరంగిక కార్యదర్శి అయిన కాంతీలాల్‌తో పీళ్ళకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఉన్న ఉదాహరణ స్టాన్లాలనుంచి సిఫారసులవల్ల ఈ కంపెనికి 25000 టన్నుల ఇనుం కోటా లభించింది. ఈ కోటా గవర్నమెంటు రేటు టన్ను 1 కి రు. 1100/- బోపెన్ మార్కెటు రేటు రు. 1800/- ఉన్నకు రు. 700/- లేదా ఉంది. అంటే ఒక్క డ్రమ్ముమీదా తయారు చేయకుండా వచ్చిన కోటాను ఓపెన్ మార్కెట్టుకో అమ్ముకుంటే కోటీ దెబ్భై అయిదు లక్షల రూపాయల లాభముంటుంది. ఈ ఫ్యాక్టరీలో 80 మంది కార్మికులున్నారు. రోజుకు 800 డ్రమ్ములు తయారుచేసి అమ్ముకుంటే యింకా చాలా లాభ మొస్తుంది, ఈ కంపెనీ పుట్టింది మొదలు ఎంత వున్నులు కట్టిందో తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

ఈ కంపెనీయొక్క ఉత్పత్తి విస్తరణ ఎత్తికాన్ని మంజూరుచేయబడిన విధానాలకి సంబంధిన సమస్యను నా అభ్యర్థన కారణంగా పార్లమెంటు అంచనాల కమిటీ పరిశీలిస్తూవుంది. ఈ కమిటీ పరిశీలనలో యీ కంపెనికి నిషిద్ధదావిధాలోని ఒక బటుమకు సంబంధించిన యీ విస్తరణ పథకం ఎలా మంజూరు చేసు ఒడ్డలో వివరాలు బయటపడతాయి అనుకుంటున్నాను.

చీకటిడబ్బు అపారంగా ఉన్న కుటుంబం

ఈ మగన్‌లాల్ చగన్‌లాల్ కుటుంబాన్నే కపాడియా కుటుంబం అంటాము. ఈ కపాడియా కుటుంబానికి చాలాకాలంగా దివ్యాభి ప్రధాన మంత్రిగారి సన్నిహిత వర్గాలద్వారా రహస్య సమాచారం బాగా అందుతూవచ్చింది ఇవి ఇలాంటి యితర పద్ధతుల్లో విస్తారంగా డబ్బు సంపద పోగుచేసుకుంటున్నారు. మాజీ ఆర్థికమంత్రి టి. టి. కిష్ణమాచారి చీకటిడబ్బు ఎంతవుందో బయిటకంగా తెలిపినవారికి ఎన్ను రాయితీ లుంటాయని ప్రకటించినప్పుడు ఈ కుటుంబం తన చీకటి రాబడి రు. 30 లక్షలని "బయిటకంగా" తెలియ పరచింది

నిజానికి ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన నేర పరిశోధకశాఖ జరిపిన ఒకదాడిలో ఈ కుటుంబం దగ్గర చాలా చీకటిడబ్బు బయటపడ్డది కాని వాళ్ళు బయటకంగా తెలిపిన రు. 30 లక్షలు మాత్రమే, ఉన్న

శ్రీ మధు లిమాయే

చీకటి డబ్బంతానని ఆర్థిక మంత్రిత్వశాఖ అంగీకరించడానికారణం ఆ పథకాన్ని తిరస్కరిస్తే ఆ కంపెనికి నిషిద్ధదావిధాలోని ఒక బటుమకు సంబంధించిన యీ విస్తరణ పథకం ఎలా మంజూరు చేసు ఒడ్డలో వివరాలు బయటపడతాయి అనుకుంటున్నాను.

చీకటిడబ్బు అపారంగా ఉన్న కుటుంబం

ఈ మగన్‌లాల్ చగన్‌లాల్ కుటుంబాన్నే కపాడియా కుటుంబం అంటాము. ఈ కపాడియా కుటుంబానికి చాలాకాలంగా దివ్యాభి ప్రధాన మంత్రిగారి సన్నిహిత వర్గాలద్వారా రహస్య సమాచారం బాగా అందుతూవచ్చింది ఇవి ఇలాంటి యితర పద్ధతుల్లో విస్తారంగా డబ్బు సంపద పోగుచేసుకుంటున్నారు. మాజీ ఆర్థికమంత్రి టి. టి. కిష్ణమాచారి చీకటిడబ్బు ఎంతవుందో బయిటకంగా తెలిపినవారికి ఎన్ను రాయితీ లుంటాయని ప్రకటించినప్పుడు ఈ కుటుంబం తన చీకటి రాబడి రు. 30 లక్షలని "బయిటకంగా" తెలియ పరచింది

కిర్లిక్ పారిశ్రామిక సామ్రాజ్యం

ఇలా విస్తృతంగా పెరిగిపోతున్న యీ కిర్లిక్ పారిశ్రామిక సామ్రాజ్యాన్ని మగన్‌లాల్ - చగన్‌లాల్ కుటుంబం కొనడానికి లావా - దేవీ సంప్రదింపులు జరుగుతున్నాయి ఈ మగన్‌లాల్ - చగన్‌లాల్ కుటుంబమే స్టాండర్డ్ డ్రగ్ మాన్యూఫాక్చరింగ్ కంపెనీకి అధిపతులు. వాళ్ళు ఐదుగురన్న దమ్ములు — మగన్‌లాల్, లాల్జీ భాయ్, బోవట్ భాయ్, మోహన్ భాయ్, నీకుజీ భాయ్

ఈ కుటుంబం వాళ్ళ స్టాక్ మార్కెట్టుగూడా నడుపుతున్నారు ఆర్థిక మంత్రి మురార్జీగారి అనుంగు పుత్రుడూ, అంతరంగిక కార్యదర్శి అయిన కాంతీలాల్‌తో పీళ్ళకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఉన్న ఉదాహరణ స్టాన్లాలనుంచి సిఫారసులవల్ల ఈ కంపెనికి 25000 టన్నుల ఇనుం కోటా లభించింది. ఈ కోటా గవర్నమెంటు రేటు టన్ను 1 కి రు. 1100/- బోపెన్ మార్కెటు రేటు రు. 1800/- ఉన్నకు రు. 700/- లేదా ఉంది. అంటే ఒక్క డ్రమ్ముమీదా తయారు చేయకుండా వచ్చిన కోటాను ఓపెన్ మార్కెట్టుకో అమ్ముకుంటే కోటీ దెబ్భై అయిదు లక్షల రూపాయల లాభముంటుంది. ఈ ఫ్యాక్టరీలో 80 మంది కార్మికులున్నారు. రోజుకు 800 డ్రమ్ములు తయారుచేసి అమ్ముకుంటే యింకా చాలా లాభ మొస్తుంది, ఈ కంపెనీ పుట్టింది మొదలు ఎంత వున్నులు కట్టిందో తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

ఈ కంపెనీయొక్క ఉత్పత్తి విస్తరణ ఎత్తికాన్ని మంజూరుచేయబడిన విధానాలకి సంబంధిన సమస్యను నా అభ్యర్థన కారణంగా పార్లమెంటు అంచనాల కమిటీ పరిశీలిస్తూవుంది. ఈ కమిటీ పరిశీలనలో యీ

కడియో
శనివారం జనవరి 25
శక 1890 ★ మాఘ 5

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు: 6.10 భక్తి రంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము: 6.40 ఆం. వా: 6.45 నూతక్కితుకొవలి: 6.50 పాండవనులు: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - దేశ భక్తి గేయం: 7.30 పాలబెల్లి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 తరంగములు: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 12.25 విరామసంగీతము: 12 30 కార్మికుల కార్యక్రమం: 1.00 వాద్య బృందము: 1.30 ఆం. వా: 1.40 వనితా వంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 గ్రామీణం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం.వా: 6.05 ప్రాం. వా: 6.15 సంప్రదాయ కీర్తనలు: 6.30 కల్యాణి, 7.00 తె వా: 7.15 వంద సీసములు: 7.45 'అపూర్వ సమాచారం' - నాటిక: 8.00 గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతము: 8 15 ఢిల్లీ నుండి రిలే, 8.25 ప్రాదేశిక్ సుగం సంగీత్: 8.45 హిం.వా: 9.00 ఆం. వా: 9.15 నరస వినోదిని - సమస్యా పూరణ: 9.30 తృతీయ కవి సమ్మేళనం: 11.00 ఆం వా. 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 టి. టి. సీత: 7.45 సంకీర్తన 7.55 నూక్తిముక్తావళి: 8 00 హిం. వా: 8.15 ఆం. వా; 8.30 వి రిలే. 9 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి:

మధ్యాహ్నం. 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు; 12.25 విరామసంగీతం 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 యం. కృష్ణమూర్తి: 1.30 ఆం. వా: 1.40 చిత్ర సీమ. 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. మీరు కోరిన పాటలు: 2.30 బాల నందం: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉర్దూ కార్యక్రమం (హైదరాబాద్ కడలు మ్మాతమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామసీమలు: 7.00 తె వా: 7.15 వెలగుచూపు: 7.45 నాటిక: 8 00 వాద్య సంగీతం: 9.00 ఆం వా. 9.15 సమస్యా పూరణం: 9.30 తృతీయ కవి సమ్మేళనం: 11.00 ఆం. వా: 11.05 వాతావరణ సూచన - జన గణ మన - సమా ప్తి

కడప

333 3 మీ (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322 8 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 ఆం. వా: 6.45 సుగం సంగీత్: 7.00 భక్తిగీత్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రవటే: 2.10 ఉ: వా: 2.20 కన్నడ కార్యక్రమం: 2.45 మాపటి కార్యక్రమం: 3.10 ప్రసారసమాప్తి.

రాత్రి 8.00 హనన్ మొహమ్మద్ - వ్యారమండల్: 8.15 రేడియో న్యూసరీల్: 8.30 హనన్ మొహమ్మద్ - వ్యారమండల్: 8.45 హిం వా: 9.00 చిత్రవటే: 9.15 ఉ. వా; 9 30 ఉర్దూ కార్యక్రమం: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 జన గణ మన - ప్రసార సమా ప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ (1420 కిలో సై.)

ఉదయం 6.55 వందేమాతరం, మంగళ వ్వని: 7.00 తె వా. 7.15 సంగీతమంజరి - ఎమ్. యస్. సుబ్బులక్ష్మి. 7.30 లలిత భారతి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా. 8.30 ప్రసా సమాప్తి.

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం. 1.00 పాశ్చాత్యసంగీతం. 1.30 ఆం వా. 1.40 వాద్యగోష్ఠి. 1.50 తె వా: 2 00 ప్రసార సమా ప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం వా. 6.05 ప్రాంతీయ కార్యక్రమం: 6 30 'కరమయి' - సాహిత్య కార్యక్రమము: 7.00 తె వా 7.15 వాద్య సంగీతం: 7.30 చిత్ర గానం: 8.00 నీరజాలిక. 8 15 వార్తా పఠ నండేశం. 8 45 హిం వా: 9.00 ఆం. వా: 9.15 కిర్తీముండి రిలే 9 30 పాశ్చాత్య సంగీతము. 11.00 ఆం. వా. 11.05 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమా ప్తి.

క్రిష్ణాసిమెంట్‌వర్క్స్ ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టరు అక్రమ చర్యలు

అరెస్టు కాబడిన కార్మికుల విడుదలకై కృష్ణాసిమెంటువర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

తాడేపల్లి, జనవరి 23

క్రిష్ణాసిమెంటువర్క్స్ ట్రాన్స్‌పోర్టుకంట్రాక్టరు శ్రీ బాడిగ శేషగిరిరావు పోలీసులతో కార్మికులను కొట్టించి 22 మందిని తన ధనబలంచూపి అరెస్టు చేయించినందున నిరసన తెలియ చేస్తూ, ఆ కార్మికులను వెంటనే విడుదలచేయించి వారి న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వం మేనేజ్ మెంటుపై ఒత్తిడి తీసుకురావలసిందిగా కోరుతూ క్రిష్ణా సిమెంటువర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ఈ యూనియన్ కార్యవర్గ అత్యవసర సమావేశం యీనెల 19 వ తేదీన యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యవర్గం సమావేశం క్రిందివిధంగా తెలియజేసింది.

ఈ ఎ. పి. సి. ట్రాన్స్ పోర్టులో ప్రతిరోజు 8 గంటలు ఎనిచేయవలసిన కార్మికులు రోజుకు సుమారు 12-16 గంటల వరకు చేస్తున్నారు. కాని యజమాని ఆదరాభిమానాలను కొంచెమైనా వారియందు చూపక దుర్భర కష్టాలకు వారిని గురిచేస్తున్నారు.

